ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

- నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటువేయాలి
- సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలి
- బీఆర్ఎస్ జనరంజక పాలనపై చర్చ పెట్టాలి
- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నర్సంపేటరూరల్: భాంజీపేట నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేటరూరల్, నవంబర్ 2: తనను మరోసారి ఆశీర్వదిస్తే నర్సంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం భాంజీపేటలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. డివిజన్ ప్రజలు కారుగుర్తుకు ఓటు వేసి కేసీఆర్ సర్కారుకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధిని కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. బీఆర్ఎస్ జన రంజక పాలనపై ప్రజల్లో చర్చ పెట్టాలన్నారు. గ్రామానికి చెందిన అజ్మీరా లింగమ్మ, పిట్టల సరస్వతి, ఎల కంటి వరలక్ష్మి, కంకణాల అరుణ, వాంకుడోత్ బుజ్జమ్మ, వాంకుడోత్ భద్రమ్మ, బానోత్ శారద, మేకల గౌరవమ్మ, బైర పుష్పలీల, ఆరెల్లి వెంకటలక్ష్మి, అజ్మీరా మారమ్మ, అజ్మీరా జానకమ్మ, అజ్మీరా సమ్మక్క, కొండ సరిత, అజ్మీరా అర్జీ, మాలోత్ సమ్మక్క, అజ్మీరా నర్సయ్య, అజ్మీరా రాజు, పిట్టల వంశీ, పిట్టల సురేందర్, రాగుల సిద్దూ, రాగుల కరుణాకర్‌రెడ్డి, భీమగాని శ్రీకాంత్, భూషబోయిన అఖిల్, పుట్టపాక రవి, భూషబోయిన సునీల్, భూషబోయిన తిరుపతి, భూషబోయిన శ్రీను, భూషబోయిన సాంబరాజు, భూషబోయిన గణేశ్, పత్తిపాక లక్ష్మణాచారి, భీమగాని భరత్, పిండి శ్రీనాథ్, మాట్ల రమేశ్‌తోపాటు మరికొంత మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కొడారి రవన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ ఇన్‌చార్జీలు మచ్చిక నర్సయ్యగౌడ్, మోతె పద్మనాభరెడ్డి, కోమాండ్ల గోపాల్‌రెడ్డి, కడారి కుమారస్వామి, తాళ్లపెల్లి రాంప్రసాద్, కట్ల సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, గురిజాలకు చెందిన ఆరె లక్ష్మీనర్సు, జకమల్ల నర్సింగం, కూనమల్ల అనిల్, కూనమల్ల కిరణ్, రామకృష్ణతోపాటు మరో ఐదుగురు పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, ఆర్‌బీఎస్ గ్రామ కన్వీనర్ అన్న కోమల-రాజమల్లు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మహేశ్వరం గ్రామానికి చెందిన మాజీ కమ్యూనిస్టు మోతె వీరారెడ్డి పెద్ది సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

అభివృద్ధి ముందు ప్రతిపక్షాలు బేజారు

నర్సంపేట/చెన్నారావుపేట: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ముందు కాంగ్రెస్, బీజేపీ బేజారు అవుతున్నాయని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. నర్సంపేటలో పెద్ది సమక్షంలో దుగ్గొండి మండలం రేబల్లె గ్రామానికి చెందిన బీజేపీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు తిక్క సుభాష్ ఆధ్వర్యంలో కొన్ని కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. నర్సంపేటలో జరిగిన అభివృద్ధిని చూసిన తర్వాతే ప్రజలు మళ్లీ తనకు మద్దతు తెలుపుతున్నారని పెద్ది అన్నారు. బీజేపీ దళిత మోర్చా నాయకులు తిక్క మహేశ్, కత్తి కోటేశ్, తడుగుల శ్రీరామ్ బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, మాజీ సర్పంచ్ మేరుగు రాంబాబు, సొసైటీ డైరెక్టర్ జర్పుల శ్రీను, నాయకులు దామోర శ్రీను, మహేందర్ పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేటకు చెందిన పలువురు కాంగ్రెస్, ఎంసీపీఐ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుర్ర సుదర్శన్‌గౌడ్, ఎంపీటీసీ కేవవరెడ్డి, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, క్లస్టర్ బాధ్యులు బద్దూనాయక్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

సుస్థిర పాలనకు సముచిత స్థానం కల్పించాలి

నల్లబెల్లి: బీఆర్ఎస్ సర్కారు అందిస్తున్న సుస్థిర పాలనకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు. మేడిపల్లి, బుచ్చిరెడ్డిపల్లె, గుండ్లపహాడ్, నందిగామ, గోవిందాపూర్, కొండాపూర్, బుచ్చిరెడ్డిపల్లె గ్రామాల నుంచి బీజేపీ, కాంగ్రెస్, టీడీపీకి చెందిన 150 కుటుంబాలు సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిలో ఎంతో వెనుకబడిన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకొచ్చి సస్యశ్యామలం చేసినట్లు వివరించారు. కన్నారావుపేటకు హార్టికల్చర్ రీసోర్స్ సెంటర్‌ను మంజూరు చేయించినట్లు వెల్లడించారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్లు, మేడెపల్లి గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల సాయిప్రకాశ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు ఎండీ ఇసాక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సట్ల మధుసూదన్, అర్రం ప్రభాకర్, కాంతయ్య, తడుక రాజు, అనిల్, బోడ వీరేందర్, మంద రాజు, సాయిరాం, రామచెంద్రయ్య, కృష్ణమూర్తి, న్యూడెమోక్రసీ కార్యకర్త సోనబోయిన రవి, కూస రామచంద్రు, కుంజ పగడయ్య, నరేశ్, యాకయ్య, ఎస్కే సత్తర్‌మియా, యాకూబ్‌మియా, అజయ్, వీరన్న, సిరాజ్, అజ్జు, శ్రీను, భూక్యా సేత్‌రామ్, లచ్చుతోపాటు నందిగామకు చెందిన మున్నూరుకాపు నుంచి యువత పెద్దికి సంపూర్ణ మద్దతు తెలిపింది. వీరితోపాటు మరో 130 కుటుంబాలు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ నుంచి చేరాయి. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, సర్పంచ్‌లు చింతపట్ల సురేశ్‌రావు, వెంకట్‌రెడ్డి, నునావత్ వెంకన్ననాయక్, పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు మోహన్‌రావు, మాజీ సర్పంచ్ విడియాల ప్రభాకర్‌రావు, క్లస్టర్ ఇన్‌చార్జీలు హరినాథ్‌సింగ్, మాజీ ఎంపీటీసీ గుగులోత్ సారయ్య, ఎస్కే మసూద్, ఆజాం, సురేశ్ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

టీపీడీఈఏ నూతన కమిటీ ఏకగ్రీవం

హనుమకొండ సబర్బన్, నవంబర్ 2: తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ స్టేట్ మేనేజింగ్ కమిటీని గురువారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీపీడీఈఏ చీఫ్ అడ్వైజర్ ఆర్ గోవర్ధన్‌రెడ్డి, స్టేట్ సెక్రటరీ జనరల్ పి.బాసిరెడ్డి ఆధ్వర్యంలో ఎలక్షన్ ఆఫీసర్ మోహనమురళి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆర్.గోవర్ధన్‌రెడ్డి చీఫ్ అడ్వైజర్‌గా, పి.బాసిరెడ్డి స్టేట్ సెక్రటరీ జనరల్‌గా, ఎల్ మధుసూధన్‌రెడ్డి స్టేట్ ప్రెసిడెంట్‌గా, పి.శ్రీనివాస్, వి.సుధాకర్‌రెడ్డి స్టేట్ వైస్ ప్రెసిడెంట్‌గా, ఎన్.నర్సింహులు, టీ చంద్రశేఖర్ డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా, నరేశ్‌కుమార్ ఫైనాన్స్ సెక్రటరీగా, జె.చంద్రశేఖర్ అసిస్టెంట్ ఫైనాన్స్ సెక్రటరీగా, ఎల్.శ్రీనివాసులు, ఆఫీస్ సెక్రటరీగా, టీ రాజశేఖర్ అసిస్టెంట్ ఆఫీస్ సెక్రటరీగా, టీ రాజశేఖర్, ఇంద్రసేనారెడ్డి, ఎన్.మాధవరెడ్డి, రాజ సురేంద్రచారి ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా, కె.శ్రీనివాస్‌రెడ్డి వెల్ఫేర్ ఫండ్ కమిటీ చైర్మన్‌గా, సెక్రటరీగా నీహెచ్.శ్రీనివాసులు, కోశాధికారిగా రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టీఎస్ఎన్పీడీసీల్ జనరల్ సెక్రటరీ సుబ్రమణ్యేశ్వరరావు, ఇంద్రసేనారెడ్డి, మల్లికార్జున్, తాజుద్దీన్, మనోరంజన్ పాల్గొన్నారు.

నేషనల్ గేమ్స్ హ్యాండ్‌బాల్ రెఫరీగా విష్ణువర్ధన్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 2: నేషనల్ గేమ్స్ రెఫరీగా హనుమకొండ స్పోర్ట్స్ అథారిటీ హ్యాండ్‌బాల్ కోచ్ బొడ్డు విష్ణువర్ధన్‌ను నియమించినట్లు సాట్ డైరెక్టర్ కే లక్ష్మి తెలిపారు. గోవాలో ఈ నెల 4 నుంచి 9వ తేదీ వరకు జరుగనున్న నేషనల్ గేమ్స్‌లో హ్యాండ్‌బాల్ రిఫరీగా విష్ణువర్ధన్ వ్యవహరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ గేమ్స్ కాంపిటీషన్ డైరెక్టర్ ఎం.కార్తికేయన్, తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు, సాట్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్‌కుమార్, హనుమకొండ డీవైఎస్‌వో గుగులోత్ అశోక్‌కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజిజ్‌ఖాన్, కార్యదర్శి కైలాస్‌యాదవ్, కోచ్‌లు, డీఎస్ఏ సిబ్బంది విష్ణువర్ధన్‌ను అభినందించారు.

జిల్లా ఎన్నికల అబ్జర్వర్ల నియామకం

హనుమకొండ, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు ముగ్గురు ఎన్నికల అబ్జర్వర్లను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. పోలీస్ అబ్జర్వర్‌గా తోజోకర్ల, జనరల్ అబ్జర్వర్‌గా ఆనంద్‌సింగ్, ఎక్సెపెండిచర్ అబ్జర్వర్‌గా రాహుల్ పంచాబ్రావ్ గవాండేను కేటాయించారు. వీరు నేడో, రేపో జిల్లాకు చేరుకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కళాకారిణి విధుల నుంచి తొలగింపు

హనుమకొండ, నవంబర్ 2: తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారిణి కొయ్యాడ సంధ్యను విధుల నుంచి తొలగిస్తూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసినప్పటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని ఆమె తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున తెలంగాణ సాంస్కృతిక సారథి కొయ్యాడ సంధ్య కోడ్‌ను ఉల్లంఘించినందున విధుల నుంచి తొలగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మూడోసారి కేసీఆరే సీఎం

- దేశమంతా ఆయన నాయకత్వాన్ని కోరుకుంటున్నది
- బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు కావాలంటున్నారు
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..
- గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తా..
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- 8, 9వ డివిజన్ల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

హనుమకొండచౌరస్తా, నవంబర్ 2: దేశమంతా సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తెలంగాణలో అందజేస్తున్న సంక్షేమ పథకాలు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని ప్రజలు కావాలంటున్నారని, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కానున్నారని బీఆర్ఎస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండలోని ఇందిరానగర్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురిచేశాయని, తెలంగాణ ప్రజలను వంచించడానికి, దగా చేసేందుకు ఆయా పార్టీల నేతలు మోసపూరిత ప్రకటనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే మోసపూరిత ప్రకటనలు కర్ణాటకలో చేసి, మళ్లీ ఇక్కడకు వస్తున్నారని, ప్రజలు నిలదీయాలని కోరారు. మూడోసారి కేసీఆర్ సీఎం అయిన వెంటనే ప్రతి కుటుంబానికి బీమా పథకాన్ని వర్తింపజేస్తారన్నారు. 8, 9 డివిజన్లలో చేరికలు చూసిన తర్వాత తనకు విశ్వాసం, ధైర్యం వచ్చిందన్నారు. ఇందిరానగర్‌లో కమ్యూనిటీ హాల్ కబ్జాకు గురికాకుండా 900 గజాల్లో రూ. 55 లక్షలతో అంబేద్కర్ భవన్ నిర్మిస్తామన్నారు. ప్రతి ఇంటికీ రెండు నుంచి మూడు సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యకర్తల కష్టాల్లో పాలుపంచుకుంటానని, కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. గతంలో కూడా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీ అందించేందుకు పశ్చిమ ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. కాగా, జంపాల నీరజ్ ఆధ్వర్యంలో 9వ డివిజన్‌లో కాంగ్రెస్, బీజేపీ నుంచి ప్రణయ్, సన్నీ, సాయిచరణ్, ప్రభాస్, ప్రవీణ్, ధీరజ్, సాయికృష్ణ, పవన్, గణేశ్, ప్రశాంత్, సతీశ్, తరుణ్, సాయిచంద్, 8వ డివిజన్ నుంచి అహ్మద్, రాంచరణ్, సాజిద్, అసీఫ్ అమన్, రియాజ్, ఇబ్రహీం, శ్రీకాంత్, రాజు, జగదీశ్, అలాగే, లక్కాకుల కుమార్, లింగాల నరేశ్, చాడ వెంకటేశ్ నాయకత్వంలో కత్తి రాజు, శివ, ప్రకాశ్, సందీప్, వీరన్న, సతీశ్, రాము, శ్రీనివాస్ చేరారు. వారికి వినయ్‌భాస్కర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, తాళ్ల జనార్దన్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ ఖాజా సిరాజుద్దీన్, నాయకులు చీకటి ఆనంద్, నలుబోలు సతీశ్, బీఆర్ఎస్వీ 8వ డివిజన్ అధ్యక్షుడు నలుబోలు కార్తీక్, మల్లాడి ప్రభాకర్‌రెడ్డి, ఉడతల సారంగపాణి, కొత్తూరు జాక్ కన్వీనర్ తాడిశెట్టి, కూచన సునీల్, అనురాం, శ్రీనివాస్, సిరిమల్లె సదానందం, తుల రమేశ్ పాల్గొన్నారు.

దాస్యం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న 8, 9 డివిజన్లకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

APGVB
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
D.P.O. శాఖ, హనుమకొండ జిల్లా, రీజనల్ ఆఫీస్ : వరంగల్.

అమ్మకానికి ముందు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(5) & (6) క్రింద జారీ చేయబడినది.

శ్రీమతి ఆడెపు అనురాధ, భర్త గోపినాథ్, నివాసం: ఇం.నం. 16-11-19/5/2/C, ఫ్లాట్ నం. 502, విజేత పార్క్ వ్యూ అపార్ట్‌మెంట్స్, సలీమ్‌నగర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుటి లేన్, అంబర్‌పేట్, హైదరాబాద్.

దిగువ సంతకంచేసిన **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్** D.P.O. శాఖ, **హనుమకొండ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి 30-04-2022 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా **30-04-2022 నాటికి రూ. 10,47,483/- (పది లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై 01-05-2022 నుండి వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులను తిరిగి చెల్లించాల్సిందిగా మిమ్మల్ని కోరారు. మీరు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8(1) తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకంచేసిన మీరు తనఖా పెట్టిన ఆస్తిని **06-07-2023**న స్వాధీనం చేసుకున్నారు.రూల్స్‌లోని రూల్ 8(2) క్రింద అవసరమైన విధంగా స్వాధీనతా ప్రకటన 11-07-2023న వెలుగు & ది హన్స్ ఇండియా వార్తా పత్రికలలో కూడా ప్రచురించబడినది.

ఇప్పుడు, ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 15 రోజులలోగా డిమాండ్ చేసిన విధంగా బ్యాంక్‌కు బకాయిమొత్తాన్ని తిరిగి చెల్లించనట్లయితే ప్రజల నుండి టెండర్లు/ కోటేషన్లు కోరుట ద్వారా బహిరంగ ఇ-వేలంలో దిగువ వివరించిన బ్యాంక్‌కు తనఖా పెట్టిన ఆస్తి విక్రయించబడుతుందని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

తనఖాపెట్టిన ఆస్తి వివరణ

వరంగల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో వరంగల్ జిల్లా, గ్రేటర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోగల హన్మకొండ, పలివేల్పుల రెవెన్యూ గ్రామం పద్ద సర్వే నం. 381 లోగల LRS నం. 21/2020తో ప్లాట్ నం.17, సైట్ విస్తీర్ణం 452 చ.గజాల ఖాళీ ప్లాట్ కలిగిన ఆస్తి మొత్తం. సరిహద్దులు: తూర్పు: సిహెచ్.దుర్గయ్య భూమి, పడమర: 20'వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నం. 18, దక్షిణం: ప్లాట్ నం. 15& 16

తేది:03-11-2023,
ప్రదేశం: వరంగల్.
A/c No : HL 73175030487

సం/- అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్,
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.